# తొలి వెలుగు

బుధవారం,
15 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## నా ఛాయిస్.. దీపిక..



**ముంబై, తొలివెలుగు:** ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు బయోపిక్‌లో దీపికా పదుకోన్ నటించనుంది.సింధు కోరిక మేరకు దీపిక దీనిపై ఒప్పందం కూడా చేసుకుంది.గతంలో బాడ్మింటన్‌లో నేషనల్ లెవల్ ఛాంపియన్ షిప్‌లో ఆడిన అనుభవం దీపిక కు వుంది.

## నీ మనసు నాకు తెలుసు



**బెర్లిన్, తొలివెలుగు:** జేమ్స్ కామెరూన్ సినిమా అవతార్ గుర్తుంది కదా?అందులో గుర్రాన్నిమచ్చిక చేసుకునేందుకు హీరో జడకు, గుర్రం తలకున్న తోకకు లింక్ పెట్టారు. అంటే హీరో ఆలోచనలకు అనుగుణంగా గుర్రం నడుచుకోవాలని దాని అర్థం. ఇదే ఐడియాతో మెర్సిడెజ్ బెంజ్ ఓ కారును రూపొందించింది.

## ఏది నిజం..?

### అరెస్ట్ చేస్తే.. రివార్డెందుకు?



Tweet

KTR @KTRTRS

Deeply anguished with the news of a 6 year old child's sexual molestation & murder in Singareni colony

While the perpetrator has been arrested within hours, I request Home Minister @mahmoodalitrs Garu & @TelanganaDGP Garu to ensure that justice is delivered expeditiously 🙏

3:40 PM · 9/12/21 · Twitter for iPhone

1,219 Retweets 110 Quote Tweets 6,989 Likes

**హైదరాబాద్, తొలివెలుగు:** దేశమంతా తల్లడిల్లిపోతున్న సైదాబాద్ గిరిజన బాలిక అత్యాచారం,హత్యలో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నచిత్తశుద్ధి ఏపాటిదో తెలిపే ఘటన ఇది.చిన్నారిని చిదిమేసిన మృగాడిని పట్టిస్తే పది లక్షల బహుమతి అంటూ ఇవాళ పోలీస్ శాఖ ప్రకటన.. రెండు రోజుల ముందే తన ట్విట్టర్‌లో హంతకుడిని గంటల్లో పట్టుకున్నారని మంత్రి కేటీఆర్ ట్వీట్. ఇంతకీ ఏది నిజం..? హంత కుడిని పట్టుకున్నారా..లేదా? ఆ స్థాయిలో ఉన్నవాళ్లే ఇంత బాధ్యతా రాహిత్యంగా వుంటే..బాధితులకు న్యాయమేం జరుగుతుందని జనం ప్రశ్నిస్తున్నారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

# టార్గెట్ గజ్వేల్








- సెప్టెంబర్ 17పై గులాబీ గ్యాంగ్ కన్ను
- రేవంత్ సభ ఫ్లాప్ చేసేందుకు కుట్ర
- గజ్వేల్ పరిసర గ్రామాలపై టీఆర్ఎస్ ఫోకస్
- జనాన్నితెచ్చేవారిని గుర్తించి..కేసులు!
- అదే రోజు..గజ్వేల్ చుట్టుపక్కల హరీష్ టూర్
- ఆ రోజే ప్రతి గ్రామంలో 500 మందికి విందు
- గ్రామ సర్పంచుల బిల్లులన్నీ క్లియర్

**గజ్వేల్, తొలివెలుగు:**

పీసీసీచీఫ్‌గా రేవంత్‌రెడ్డి దూకుడు.. ఏం ఫర్వాలేదనుకున్నారు.ఇంద్రవెల్లిలో లక్షమందికి పైగా జనంతో కాంగ్రెస్‌లో జవజీవాలు నింపుతూ భారీ బహిరంగసభ..గులాబీ గ్యాంగ్‌లో కొద్దిగా చలనం.ఆ తర్వాత వరుసగా హిట్టవుతున్న రేవంత్ సభలు, అవి చాలవన్నట్టు సర్కార్ అవినీతి పై ప్రెస్ మీట్స్. ఈసారి గడీల్లో కాస్త బాగానే చలనం వచ్చింది. ఇప్పుడు ఏకంగా సీఎం ఇలాకాలోనే సింహగర్జన.అంతే..గులాబీ బాస్ సహా అందరికీ నిద్రలేని రాత్రులు.ఫలితం..గజ్వేల్ సభను ఎలాగైనా ఫ్లాప్ చేయాలనే ప్లాన్. అవును..ఇప్పుడు సారు దృష్టి హుజూరాబాద్ మీద లేదు. తాత్కాలికంగా గజ్వేల్ పై, అక్కడ భారీ జనసమీకరణతో రేవంత్ సృష్టించే సంచలనంపై పడింది. సెప్టెంబర్ 17న గజ్వేల్‌లో కాంగ్రెస్ దళిత గిరిజన దండోరా సభ ఏర్పాట్లు, జన సమీకరణపై కాంగ్రెస్ ఫోకస్ చేసింది. స్వయంగా సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం కావటంతో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అండ్ టీం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

**గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రతి ఎస్.ఐకి టార్గెట్స్ ఇచ్చి మరీ జనం రాకుండా చేయాలని ఆదేశాలు.జన సమీకరణ చేస్తున్నవారిపై పాత కేసులను తోడటం, లేదంటే అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరించాలని చూస్తున్నారని కాంగ్రెస్ అనుమానిస్తోంది.**

## ఫోకస్ దానిమీదే..!



**హైదరాబాద్, తొలివెలుగు:** పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఎంపికవ్వగానే కాంగ్రెస్‌లో కొత్త ఉత్తేజం కనపడుతోంది.వరుసగా పర్యటనలు చేస్తూ, జనం సమస్యలపై రియాక్ట్ అవుతున్నారు.కీలకమైన దళితులు, **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మొత్తానికి.. స్పందన

**హైదరాబాద్, తొలివెలుగు:**



హైదరాబాద్ సైదాబాద్‌లో చిన్నారి హత్యాచారం జరిగి రోజులు గడుస్తున్నా నిందితున్ని ఇంకా పోలీసులు పట్టుకోలేదు. ప్రతిపక్షాలు, సామాజిక వేత్తలు ప్రభుత్వాన్ని తూర్పార పడుతున్నారు.కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా వచ్చి పరామర్శిం చరా... బాధిత కుటుం బానికి భరోసా ఇవ్వారా అని నిలదీస్తున్నారు. ఇంత జరిగిన తర్వాత మంత్రి మల్లారెడ్డి ఇప్పుడు రెస్పాండ్ అయ్యారు.హత్యాచార ఘటన భాదాకరమని, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటా మన్నారు.దీనిపై స్థానికులు మండిపడుతున్నారు. సిటీలోనే ఉండి మంత్రి మల్లారెడ్డి ఇన్ని రోజులైనా ఎందుకురాలేదని, నిందితున్ని పట్టు కునేందుకు పోలీసులు ఎందుకు సమయం తీసుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు.

## ఢిల్లీలో దండాలు.. నిజం కాదా?

**మెదక్, తొలివెలుగు:**

పాదయాత్రకు వస్తున్న జనాన్ని చూసి కేసీఆర్ వణికిపోతున్నారని విమర్శించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా మెదక్ లోని రాందాస్ చౌరస్తాలో ఆయన ప్రసంగించారు.టీఆర్ఎస్ నేతల కామెంట్స్ కు గట్టి కౌంటరే ఇచ్చారు.మెదక్ తన అడ్డా అని కేసీఆర్ అంటున్నారు.. మొన్న ఎంఐఎం కూడా పాతబస్తీ తమ అడ్డా అని చెబితే..అక్కడికే వెళ్లి గర్జించామన్నారు. ఢిల్లీకి పోయి మోడీని కలిసి వంగివంగి



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నూటికి నూరు..




**అలీగఢ్, తొలివెలుగు:** ఉత్తర ప్రదేశ్‌లో యోగీ పాలన సూపర్ అన్నారు ప్రధాని మోడీ. ఒకప్పుడు యూపీ గూండారాజ్ గా ఉండేదని, ఇప్పుడు నేరగాళ్లు ఊచలు లెక్కబెడుతున్నారని ఆ ఘనత యోగీది మాత్రమేనని ప్రశంసల్లో ముంచెత్తారు మోడీ. త్వరలో యూపీకి ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ వ్యూహప్రతి వ్యూహాల్లో తలమునకలయ్యాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ అలీగఢ్ పర్యటన ఆసక్తిని పెంచింది. అలీగఢ్‌లో రాజా మహేంద్ర ప్రతాప్ సింగ్ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేశారు ప్రధాని.ఈ కార్యక్రమంలో సీఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్ సహా పలువురు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు మోడీ.

## "బంధు" మోత్కుపల్లికేనా?

**హైదరాబాద్, తొలివెలుగు:** దళిత బంధు అమలుపై ప్రగతి భవన్‌లో నిర్వహించిన అఖిలపక్షంలో మాజీ మంత్రి మోత్కుపల్లికి దక్కిన గౌరవం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఆయనకు ముఖ్యమంత్రి కేసీఆర్ సీటు పక్కనే కుర్చీ వేయడం ఆశ్చర్యపరిచింది. మోత్కుపల్లికి..కేసీఆర్ పక్కనే చోటు దక్కడంతో ఏదో పెద్ద కథే ఉందన్న సందేహాలు కలుగుతున్నాయి.ఇప్పటికే దళిత బంధు ఛైర్మన్ పదవి ఆయనకే ఇస్తారన్న ప్రచారం ఉండటంతో..తాజా ఘటనతో అది గ్యారంటీనే అన్న హావాదనలు బలపడుతున్నాయి.

# మాకు మీరు.. మీకు మేము





**ఢిల్లీ, తొలివెలుగు:** కేసీఆర్ వారం రోజుల ఢిల్లీ పర్యటనలో ఏం జరిగిందనే చర్చ అటు టీఆర్ఎస్ శ్రేణుల్లో ఇటు రాజకీయ వర్గాల్లోనూ జోరుగా సాగుతోంది.మోడీ,అమిత్ షా, కేసీఆర్‌ల మధ్య చర్చల్లో రాజకీయ అంశాలు ప్రస్తావనకు వచ్చి ఉంటాయా..? వస్తే వేటిపై మాట్లాడుకుని ఉంటారనేది ఇప్పుడు హాట్ టాపిక్. టీఆర్ఎస్, బీజేపీ వర్గాలతో పాటు ఢిల్లీ రాజకీయ వర్గాల నుండి వస్తున్న సమాచారం ప్రకారం.. రెండు,మూడు కీలక అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లు **పూర్తి కథనం..** https://tolivelugu.com/

- కేసీఆర్ ఢిల్లీ టూర్ మర్మమేంటి?
- రాజకీయ, టీఆర్ఎస్ వర్గాల్లో గుసగుస
- కేటీఆర్ ను సీఎం చేయటమే టార్గెటా?
- మోడీ,షాలతో ఒప్పందం కోసమేనా?
- ఇక్కడ గర్జన..అక్కడ వినయ విధేయ రామ!

## అది రుణమా.. సబ్సిడీనా..?

**దళిత బంధుపై భట్టి ప్రశ్నలు**

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బూస్టర్ అక్కర్లేదా?

**ఢిల్లీ, తొలివెలుగు :**
కరోనా వైరస్‌పై పోరాటంలో వ్యాక్సిన్ కీలకం అని ముందు నుండి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు.అయితే వైరస్ రోజురోజుకు రూపాంతరం చెందుతుండటంతో..ఈ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com

బుధవారం, 15 సెప్టెంబర్ 2021

## వాహనాలపై కొండచరియలు

ఉత్తరకాశీ, తొలివెలుగు: ఉత్తరాఖండ్‌లో భారీవర్షాలు పడు తున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలోని గంగోత్రీ రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి.సూకీ టాప్ ప్రాంతం దగ్గర రోడ్డుపై భారీగా రాళ్లు వచ్చి పడ్డాయి.రెండు రోజుల క్రితం రుద్రప్రయాగ్ లోనూ ఇలాగే జరిగింది. రిషికేష్–బద్రినాథ్ జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాల పై కొండరాళ్లు పడ్డాయి.ప్రస్తుతానికి రాకపోకలు నిలిచిపోయాయి.

## విమోచన దినంపై హైకోర్టులో పిల్

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపాలని హైకోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. న్యాయవాది జనార్దన్‌గౌడ్ ఈపిల్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని పిటిషనర్ కోరారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకం ఎగురవేయాలని పిటిషనర్ కోరారు.

## తేజ్ బాగున్నాడు:మోహన్ బాబు

హైదరాబాద్, తొలివెలుగు : మెగా ఫ్యామిలీ హీరో సాయి ధరమ్ తేజ్ ఆరోగ్యంపై అభిమానులు ఇంకా కంగారు పడుతూనే ఉన్నారు.తేజ్ ఇంకా డాక్టర్ల పర్యవేక్షణలో ఐసీయూలోనే ఉండటంతో ఎప్పుడు కోలుకుంటాడో అన్న టెన్షన్ నెలకొంది.అయితే, అభిమానులకు ఊరటనిస్తూ మోహన్ బాబు గుడ్ న్యూస్ చెప్పారు. మంచు లక్ష్మితో కలిసి మోహన్ బాబు అపోలో ఆసుపత్రిలో తేజ్‌ను పరామర్శించాడు. తను ఆరోగ్యంగానే ఉన్నాడని, కోలుకుంటున్నా డన్నారు. మరో రెండు మూడు రోజుల్లో తను డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపాడు.సెప్టెంబర్ 10న దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్‌పై తేజ్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే.

## మెగా స్టార్‌కి చంద్రబాబు ఫోన్

హైదరాబాద్, తొలివెలుగు: మెగాస్టార్ చిరంజీవికి మాజీ సీఎం,టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఫోన్ చేశారు.సాయి ధరమ్ తేజ్ ప్రమాదానికి సంబంధించి చిరంజీవి తో ఫోన్లో మాట్లాడారు.తేజ్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే తేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ ప్రమాదంపై సినీ రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా స్పందిస్తున్నారు.అలాగే కొంతమంది సినీ స్టార్స్ ఆస్పత్రికి వెళ్లి తేజ్ ను పరామర్శిస్తున్నారు.

## కొత్తగా ఎన్ని కేసులంటే..?

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా విజృంభణ కొనసాగుతోంది.గత 24 గంటల్లో 14,30,891 మందికి పరీక్షలు జరపగా..25,404 కొత్త కేసులు బయటపడ్డాయి. 339 మంది మృతిచెందారు. ఇప్పటివరకు మొత్తం కేసులు 3.32 కోట్లు దాటగా..మరణాల సంఖ్య 4,43,213కి పెరిగింది.దేశంలో రికవరీ రేటు 97.58 శాతంగా ఉంది. కొత్తగా 37వేల మంది వైరస్ ను జయించారు. దీంతో ఇప్పటిదాకా వైరస్ నుంచి కోలుకున్నవారి సంఖ్య 3.24కోట్లు దాటింది. ప్రస్తుతం యాక్టివ్ కేసులు 3,62,207గా ఉన్నాయి.గత 24 గంటల్లో 78,66,950 మందికి టీకా వేయగా.. ఇప్పటిదాకా 75,22,38,324 డోసుల్ని పంపిణీ చేసింది కేంద్ర ఆరోగ్యశాఖ.

## గులాబీ గ్యాంగ్‌కు మతి పోయింది

మెదక్, తొలివెలుగు:ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చెల్లని రూపాయి. ఆయన క్రాంతి కిరణ్ కాదు..చీకటి కిరణ్, ఆయనకు డబ్బు సంపాదనే ముఖ్యమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు బాబూ మోహన్ అన్నారు.దొంగ బిల్లులు పెట్టి మున్సిపల్ నిధులు దోచేశారని ఎద్దేవ చేశారు.ప్రగతి భవన్ మీద రాళ్లు వేసి కేసీఆర్ ను తిట్టిన చరిత్ర క్రాంతి కిరణ్ ది,ఎవరూ మర్చిపోలేదని గుర్త చేశారు బాబూ మోహన్. నియోజకవర్గంలో నేను చేసిన పనులకు రంగులు మార్చి తన పేరు చెప్పుకుంటున్నాడనీ, అసలు క్రాంతి కిరణ్ కు రోడ్డు తెచ్చుకునే సత్తా ఉందా అంటూ ప్రశ్నించారు.

# ఎందుకు నమ్మాలి దొరా..?

- దళిత సంక్షేమంపై నీ చిత్తశుద్ధి ఎంత?
- కేసీఆర్ కు కాంగ్రెస్ సూటి ప్రశ్న
- ఏనాడైనా అంబేద్కర్‌కు దండ వేశావా?
- దళితులకు చేసిన వాగ్దానం ఒక్కటైనా తీర్చావా?
- ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్..సబ్ ప్లాన్
- ఇవన్నీ కాంగ్రెస్ ఇచ్చినవి కాదా..?
- ఓట్ల కోసం దళిత బంధు అంటే నమ్మేస్తామా?





**హైదరాబాద్, తొలివెలుగు:** వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి అహింస గురించి మాట్లాడితే ఎలా ఉంటుందో..కేసీఆర్ దళితుల గురించి మాట్లాడితే కూడా అలాగే ఉందని కాంగ్రెస్ విమర్శిస్తోంది.ఏడేళ్లుగా ఏనాడూ అంబేద్కర్ విగ్రహానికి కనీసం దండ వేసి,దండం పెట్టని కేసీఆర్ కు దళితుల మీద ప్రేమ ఉంది అంటేనమ్మాలా అని నిలదీస్తోంది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా దళితుడిని చేసి, తాను కాపలా కుక్కలా ఉంటానని చెప్పి మోసం చేసిన కేసీఆర్‌ను దళితులు ఎన్నటికీ నమ్మరని ఆపార్టీ నాయకులు మండిపడుతున్నారు."కేసీఆర్ మాట ఇచ్చాడంటే తల నరుక్కుంటాడే తప్ప మాట తప్పడు" అని వందలాది సభలలో చెప్పిన కేసీఆర్..ఆ మాట తప్పి,దళితులను మోసం చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని వారు విమర్శిస్తున్నారు.దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని ఇవ్వలేదు..ఏడేళ్లుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక్క దళిత అధికారిని పెట్టుకోలేదు.ఇటీవల విమర్శలు వెల్లువెత్తడంతో ఒక దళిత అధికారిని నియమించారు అని గుర్తు చేస్తున్నారు.కేసీఆర్ దళిత అధికారులను గౌరవించి ఉంటే ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు స్వచ్ఛంద పదవీవిరమణ చేసేవారు కాదు అని కాంగ్రెస్ లీడర్లు అంటున్నారు.సీఎం

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# వీడు సామాన్యుడు కాడు

**8వ తరగతి డ్రాపౌట్..1900 కోట్ల స్కాం**





**కోల్ కతా, తొలివెలుగు:** నారద లంచం కేసు,శారద చిట్ ఫండ్ కుంభకోణాల నుంచి బయటపడకముందే..తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో అవినీతి మచ్చ పడింది.ఈస్టర్న్ కోల్డ్‌ఫీల్డ్ లిమిటెడ్‌కు చెందిన గనుల్లో బొగ్గు అక్రమ తవ్వకాలు, రవాణకు సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసుల్లో ఓ వ్యక్తి పేరు ప్రముఖంగా కనిపించడం చర్చనీయాంశంగా మారింది. రూ.1900 కోట్ల కుంభకోణంలో అనూప్ మాఝీ అలియాస్ లాలా అనే పారిశ్రామికవేత్తదే ప్రధాన హస్తం తేలడంతో అందరి చూపు ఆయనపై పడింది.ఈ క్రమంలో అనూప్ మాఝీ గురించి ఆరాతీస్తోంటే.. విస్తుపోయే వాస్తవాలు బయటపడుతున్నాయి.8 తరగతి మధ్యలోనే మానేసిన అనూప్ మాఝీ..ఈ కోల్ స్కామ్‌లో బిగ్‌షాట్ అని తేలడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.బొగ్గు అక్రమ తవ్వకాలు, రవాణ చేయడంలో సిద్ధహస్తుడైన మాఝీ..కోట్ల రూపాయల ముడుపులను వివిధ

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# ఎంపీపై రేప్ కేసు



**ఢిల్లీ, తొలివెలుగు:** లోక్ జనశక్తి పార్టీ ఎంపీ ప్రిన్స్ రాజ్ పాశ్వాన్‌పై ఢిల్లీలో రేప్ కేసు నమోదైంది.మూడు నెలల క్రితం బాధితురాలు ఫిర్యాదు చేయగా,ఢిల్లీ కోర్టు సూచనల మేరకు తాజాగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.బీహార్‌లోని సమస్తిపూర్ నియోజకవర్గ నుంచి ఎంపీగా ఉన్నారు ప్రిన్స్ రాజ్ పాశ్వాన్.అలాగే పార్టీ బీహార్ యూనిట్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు.ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల మేరకు..2019లో ఎల్జేపీలో చేరిన మహిళా నేతను..ప్రిన్స్ రాజ్ మొదటిసారి ఢిల్లీలోని జనపథ్‌లోని వెస్ట్రన్ కోర్టులో జనవరి

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ▌ఇక ఇంజనీరింగ్‌లో..
## రామాయణం, మహాభారతం



**ఇండోర్, తొలివెలుగు:** ఇంజనీరింగ్ సెలబస్‌లో ఇకపై రామాయణం, మహా భారతం కూడా ఉండబోతున్నాయి. అదేంటీ.. ఇంజనీరింగ్‌లో ఇతిహాసాలా అనుకుంటున్నారా..?అవును మధ్య ప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం ఇంజనీరింగ్ సెలబస్ లో రామాయణ, మహాభారతాలను కూడా కలపనుంది.ఈ మేరకు ఆ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయంతీసుకుంది.దీనిపై విద్యాశాఖ మంత్రి మోహన్ యాదవ్ స్పందిస్తూ...ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ లో రామయణంను అప్షనల్ సబ్జెక్టుగా ఫిలాసఫీ, క్రమశిక్షణ కోసం ఆర్ట్స్ లో పెట్టినట్లు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# ప్రమాణాల్లో టాప్.. సిలికానాంధ్ర వర్శిటీ




**కాలిఫోర్నియా, తొలివెలుగు:** అమెరికాలో అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం శాన్ వాకిన్ జిల్లా పరిధిలోని ట్రేసీ పట్టణ సమీపంలో ప్రపంచస్థాయి క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.దీనికోసం ఎంతో విలువైన 67 ఎకరాల భూమిని ఇచ్చేందుకు సంధు కుటుంబం ముందుకొచ్చింది.ప్రపంచ ప్రసిద్ధి పొందిన సిలికాన్ వ్యాలీకి సమీపంలోని ప్రధాన రహదారికి పక్కనే యూనివర్సిటీ ప్రాంగణం రూపుదిద్దుకోనుంది.

# ఎవరూ హ్యాపీగా లేరు



**జైపూర్, తొలివెలుగు:** కొంతకాలంగా బీజేపీ ముఖ్యమంత్రులు వరుసగా మారు తున్నారు. ఉత్తరాఖండ్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల సీఎంలను కేంద్ర నాయకత్వం మారుస్తూ వస్తుంది. తాజాగా ఇదే అంశంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి గడ్కరీ పరోక్షంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజకీయ నేతలెవరూ సంతృప్తి లేరని కామెంట్ చేస్తూ... మంత్రి పదవి రాలేదని ఎమ్మెల్యేలు బాధ పడు తున్నారు. సరైన శాఖ రాలేదని మంత్రులు బాధపడుతున్నారు. తమకు సీఎం పదవి రావటం లేదని సీనియర్ మంత్రులు ఆవేదనలో

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# చేసి తీరతాం



**హైదరాబాద్, తొలివెలుగు:** హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనం ఉంటుందా..ఉండదా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కృత్రిమ రంగులతో తయారైన గణేష్ విగ్రహాలను సాగర్‌లో నిమ జ్జనం చేయటం నిషేధమని హైకోర్టు స్పష్టం చేసింది.జీహెచ్ఎంసీ ఆ తీర్పును పునరాలోచించాలని కోరినా కోర్టు నిరాకరించింది. దీంతో ప్రభుత్వం సుప్రీం

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# వరి వేస్తే..ఉరి వేస్తారా..?





**హైదరాబాద్, తొలివెలుగు:** వడ్ల కొనుగోలుపై తెలంగాణలో మరో కొత్త దుమారం మొదలైంది. సరిగ్గా ఉప ఎన్నిక సమయంలోనే, సీఎం కేసీఆర్‌కు ఎఫ్‌సీఐ పెట్టిన నిబంధనలు గుర్తుకు వస్తాయోమో. లేక కేంద్రమే ఉప ఎన్నిక సమయాన్ని చూసి కేసీఆర్ కు రూల్స్‌ను గుర్తు చేస్తుందో తెలియదు కానీ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మళ్లీ రైతులని నిండా ముంచేందుకు సిద్ధమవుతున్నాయి. రైతులు సన్న వడ్లే వేయాలని చెప్పి,గతేడాది అన్న దాతల నోట్లో సున్నం కొట్టారు కేసీఆర్.కేంద్రం ఇవ్వకపోయినా.. తామే వందో, రెండు వందలో అధికంగా ధర కల్పిస్తానని చెప్పి దుబ్బాక ఉప ఎన్నికవేళ మభ్య పెట్టారు.కానీ ఎలక్షన్లు కాగానే చేతులెత్తేశారు. దీంతో విధిలేక అయినకాడికి అమ్ముకుని తీవ్రంగా నష్టపోయారు రైతులు.ఇప్పుడు హుజూరాబాద్ ఉప ఎన్నిక వేళ..దొడ్డు వడ్ల అంశాన్ని తెరపైకి తెచ్చారు కేసీఆర్.ఎఫ్‌సీఐ కొత్తగా ఈ ప్రకటన చేసిందా..లేక ఎప్పుడో చెప్తే కావాలనే కేసీఆర్ ఇప్పుడు బయటకు తీసుకువస్తున్నారా తెలియదు కానీ..మరోసారి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తాజాగా దొడ్డు వడ్లను కొనుగోలు చేయలేమని ఎఫ్‌సీఐ తెగేసి చెబుతోందన్న

- రైతులకే ఎందుకీ నిబంధనలు
- ఓట్లకు వేలకోట్లు..రైతు నోట్లో మట్టా?
- ఎఫ్.సీ.ఐ పేరు చెప్పి..రైతులకు అన్యాయం
- సన్నం వద్దు..దొడ్డురకానికి నో..చచ్చేదెలా?
- మన రైతు..ఒక్కసారిగా వేరే పంట వేయగలడా?

పూర్తి కథనం.. https://tolivelugu.com/